క్లుప్తంగా

ప్రదోష పూజలు రేపు



నాగలాపురం: మండలంలోని సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రదోష పూజలు జరుగుతాయని ఆలయ ఇన్‌చార్జ్ ఈఓ రామచంద్రా రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ఈ ప్రదోషకాల పూజలు జరుగుతాయన్నారు. నందీశ్వరుడికి, వాల్మీకేశ్వర స్వామికి మరగదాంబిక అమ్మవారికి ఏకకాలంలో అభిషేకాలు జరుగుతాయని ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీరెడ్డి వెల్లడించారు. అనంతరం మహాహారతి ఉంటుందన్నారు.

కనిపించని బంద్ ప్రభావం

నారాయణవనం: మండలంలో సోమవారం టీడీపీ చేపట్టిన బంద్ ప్రభావం పెద్దగా కనిపించలేదు. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పాఠశాలలు యథావిధిగా పనిచేశాయి. బస్సులు, ఆటోలు తదితర రవాణా సౌకర్యాలకు భంగం కలగలేదు. చంద్రబాబుకు రిమాండ్ విధించడంపై టీడీపీ రాష్ట్ర బంద్‌కు పిలుపు ఇచ్చినా ఆ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు మాత్రం ఇళ్లకే పరిమితమయ్యారు. ఉదయాన్నే మండలస్థాయి నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. నారాయణవనంలో వైఎస్సార్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, పాలమంగళంలో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేసి, శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

ముగిసిన చెంచమ్మ తిరునాళ్ల



చెంచమ్మ తల్లి ఊరేగింపులో రంగులు చల్లుకుంటున్న గ్రామస్తులు

పిచ్చాటూరు: మండలకేంద్రంలోని ఎస్టీ కాలనీలో గత మూడు రోజులుగా జరుగుతున్న చెంచమ్మ తిరునాళ్ల సోమవారం వసంతోత్సవంతో ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ట్రాక్టర్‌లో ఊరేగించారు. గ్రామస్తులు రంగు నీళ్ల చల్లుకుంటూ వసంతోత్సవం నిర్వహించారు. అమ్మవారికి కర్పూర హారతులు, కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న అధికారులు

పాలసముద్రం: తేలిక భూముల్లో సాగు చేసిన చెరుకు పంటను చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయని డీఆర్‌సీ–డీటీసీ వ్యవసాయ సంచాలకులు టీవీ నాగపద్మని తెలిపారు. సోమవారం ఆమె మండలంలోని కృష్ణజమ్మపురం, పాలసముద్రం గ్రామాల్లో రైతులు సాగుచేసిన చెరుకు, వేరుశనగ పంటను ఆమె క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. అనంతరం ఆమె రైతులతో మాట్లాడుతూ చెరుకు నాటినప్పటి నుంచి కోత వరకు పీక, కాండ తొలుచు పురుగులు పంటకు నష్టం కలిగిస్తాయన్నారు. అందుకు లోతైన కాలువల్లో ముచ్చెలను, కణుపులను నాటాలని, నాటే ముందు ఎకరాకు 10 కిలోల మిథైల్ పెరాథియాన్ మందును లేదా 6 కిలోల ఫారెట్ 10 గుళికలను వేయాలని సూచించారు. వీలైనంత తక్కువ వ్యవధిలో దగ్గరగా నీటి తడపాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు డిల్లీప్రసాద్, లక్ష్మీ, ప్రసన్న, సుధారాణి, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- రోడ్డు ప్రమాద మృతురాలి కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయం
- ఇల్లు దగ్ధమైన బాధితులకు జగనన్న ఇల్లు మంజూరు
- రూ.8 వేలు నగదు, నిత్యావసర సరుకులు పంపిణీ



పిచ్చాటూరు: గోవర్ధనగిరి ఎస్టీ కాలనీలో బాధిత కుటుంబానికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు: కష్టాల్లో ఉన్న ప్రజలను జగనన్న ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. సోమవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన హిందీ పండిట్ మల్లీశ్వరిని, కేవీబీపురం మండలంలో పని చేస్తున్న టీచర్ రమేష్‌ను శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలకు బోరు మోటారు వేయించాలని, పాఠశాలకు ఒకవైపు అసంపూర్తిగా ఉన్న ప్రహరీ గోడను నిర్మించాలని ఎంఈఓ–2 యుగంధర్ రాజు ఎమ్మెల్యేను కోరారు. అక్కడ నుండి గోవర్ధనగిరి ఎస్టీ కాలనీకి చేరుకుని గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమైన కుటుంబాన్ని పరామర్శించారు. మంటల్లో పూర్తిగా కాలిపోయిన ఇంటిని ఆయన పరిశీలించారు. బాధితులు శ్రీనివాసులు, వెంకటరత్నం దంపతుల కుటుంబానికి తక్షణ సాయంగా రూ.8 వేలు చెక్కు, బియ్యం, కూరగాయలు వంటి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. జిల్లా హౌసింగ్ పీడీ వెంకటేశ్వర్లుకు ఫోన్ చేసి బాధిత కుటుంబానికి జగనన్న ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి మంజూరుకు అవసరమైన ఆధార్, ఇంటి పట్టా వంటి పత్రాలను సిద్ధం చేసి వెంటనే జగనన్న ఇల్లు మంజూరయ్యేలా చూడాలని ఎమ్మెల్యే అక్కడే ఉన్న రెవెన్యూ, హౌసింగ్ అధికారులకు సూచించారు. సర్వం పోగొట్టుకుని నిలవడానికి చోటు లేకుండా వీధినపడిన శ్రీనివాసులు కుటుంబానికి వైఎస్సార్ క్రాంతి పథంలోని ఉన్నతి పథకం లేదా వీఓ ద్వారా నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని ఏపీఎం వనితకు ఎమ్మెల్యే సూచించారు.

రూ.50 వేలు ఆర్థికసాయం అందజేత

మండలంలోని కీళపూడి పంచాయతీ గజసింగరాజపురానికి చెందిన దేవి అనే రామగిరి బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదంలో రెండురోజుల క్రితం మృతి చెందింది. ఎమ్మెల్యే ఆదిమూలం మృతురాలి భర్త మహేష్‌కు రూ.50 వేలు నగదు సాయంగా అందించారు. అలాగే వారి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన అన్ని సహాయ సహకారాలు అందేలా చూడాలని తహసీల్దారు మధుసూధన్ రావు, ఎంపీడీఓ శ్రీనివాసులుకు సూచించారు.



గజసింగరాజపురంలో ఆర్థికసాయం అందిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం



పిచ్చాటూరు: హిందీ పండిట్ మల్లీశ్వరిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, సచివాలయ మండల కన్వీనర్ తొప్పయ్య, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు చలపతిరాజు, గజేంద్ర, మోహన్, సుబ్రమణ్యం, బాలసుబ్రమణ్యం రాజు, మునిచంద్రశేఖర్, శేఖర్, అబ్రహాం, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

కానరాని బంద్ ప్రభావం

శ్రీకాళహస్తి: టీడీపీ రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చినప్పటికీ పట్టణంలో ఏ మాత్రం ప్రభావం చూపలేదు. యథావిధిగా దుకాణాలు, విద్యాలయాలు, కార్యాలయాలు నడిచాయి. కొందరు టీడీపీ నాయకులే తమ దుకాణాలలో కూర్చుని వ్యాపారాలు చేసుకోవడం గమనార్హం.

వ్యక్తిగత శుభ్రత ఎంతో అవసరం



అవగాహన కల్పిస్తున్న నిర్మల్ కుమార్

ఏర్పేడు: విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత ఎంతో అవసరమని ప్రధానోపాధ్యాయుడు నిర్మల్ కుమార్ తెలిపారు. మండలంలోని బండారుపల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం స్వచ్ఛతా పక్వాడలో భాగంగా విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భోజనానికి ముందు సబ్బుతో చేతులు, ముఖం శుభ్రం చేసుకోవడం, ప్రతి రోజూ స్నానం చేయడం, గోళ్లు కత్తిరించుకోవడం, పాదరక్షలు ధరించడం చేయాలని సూచించారు. ప్రతి ఇంటి వద్ద మొక్కలు పెంచి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, ద్వారకనాథరెడ్డి, ఉమామహేశ్వర్, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహార లోపంతో రక్తహీనత



సమావేశంలో మాట్లాడుతున్న శిల్ప

ఏర్పేడు: గర్భిణుల్లో రక్తహీనతకు పౌష్టికాహార లోపమే కారణమని పాపానాయుడుపేట పీహెచ్‌సీ డాక్టర్ శిల్ప అన్నారు. మండలంలోని పాపానాయుడుపేట, ఆమందూరు అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భిణులు ప్రతి నెలా క్రమం తప్పకుండా పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు లలిత, మోహనప్రియ, మాజీ సర్పంచ్ తంబా సుబ్రమణ్యం, వైఎస్సార్ సీపీ నాయకుడు కరుణాకరన్, అంగన్‌వాడీ సూపర్ వైజర్ భారతి, ప్రజా ప్రగతి ట్రస్ట్ మండల కన్వీనర్ చంద్రశేఖర్, అంగన్‌వాడీ కార్యకర్తలు శారద, భాగ్యలక్ష్మి, హసీనా, పాండురంగమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేరాల్లో పట్టుబడిన వాహనాలకు నేడు వేలం

శ్రీకాళహస్తి: పట్టణంలోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పరిధిలో మంగళవారం వాహనాలను వేలం వేయనున్నట్లు ఇన్‌స్పెక్టర్ పి.టి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వివిధ ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన వాహనాలను ఉదయం 10.30 గంటలకు పట్టణంలోని కార్యాలయంలో బహిరంగ వేలం వేస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్ కలిగిన వారు నిర్దేశించిన ధరావత్తు చెల్లించి ఈ వేలంలో పాల్గొనవచ్చని ఆయన కోరారు.

ఉపాధ్యాయులకు సత్కారం



జయప్రకాష్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నారాయణవనం: ఉపాధ్యాయులకు లభించే గుర్తింపే వారికి అందే సత్కారమని పలువురు టీచర్లు అన్నారు. బాలుర ఉన్నత పాఠశాలలో వ్యాయామ అధ్యాపకుడు జయప్రకాష్‌ను సోమవారం ఘనంగా సత్కరించారు. ఇటీవల ఆయన జిల్లా ఉత్తమ వ్యాయామ అధ్యాపకుడి అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సులోచన మాట్లాడుతూ జయప్రకాష్ పని చేసిన పాఠశాలల నుంచి ఎంతోమంది బాల క్రీడాకారులను తీర్చిదిద్ది ఏటా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పాఠశాల క్రీడలకు పంపుతున్నారని అన్నారు. క్రీడలతో పాటు విద్యార్థులకు యోగా, ధ్యానంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ చదువుతో పాటు క్రమశిక్షణను ఇనుమడింపజేసి ఎంతోమంది విద్యార్థులను మంచి భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది, వారి వెన్నంటే సమ్మర్ క్యాంపులను పాఠశాలలో నిర్వహిస్తున్నారని తెలిపారు. విశ్రాంత హెచ్‌ఎం సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు లక్ష్మీప్రసాద్, దాసరి మునయ్య, కోటీశ్వర్ రెడ్డి, వెంకటరమణ, సదాశివం, వర్మ, రాజ్‌కుమార్, పర్వీన్‌బేగం, అల్లమ్మ, నిర్మల, జీవిత, ఈశ్వర్ ప్రసాద్, సుబ్బరాయులు, మునివేలు, సురేష్ బాబు, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు



తొట్టంబేడు: దుప్పట్లు పంపిణీ చేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి



ఏర్పేడు : చీరలు అందజేస్తున్న గురవారెడ్డి

సత్యవేడు: నియోజకవర్గ కేంద్రం సత్యవేడులో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ నాయకుడు నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో నాయకులు బెల్లు రమేష్, పునిదకుమార్, శ్రీరాములు రెడ్డి, సోము, సురేష్ పాల్గొన్నారు.

కేవీబీపురంలో..

కేవీబీపురం: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో పార్టీనేతలు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు మాధవిరెడ్డి, రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు

సత్యవేడు: నియోజకవర్గ కేంద్రం సత్యవేడులో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ నాయకుడు నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో నాయకులు బెల్లు రమేష్, పునిదకుమార్, శ్రీరాములు రెడ్డి, సోము, సురేష్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్రారెడ్డి ఘనంగా నిర్వహించారు. పురపాలక పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సిరాజ్‌బాషా పాల్గొన్నారు.

ఏర్పేడు: మండలంలోని పాతవీరాపురంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. సర్పంచ్ మంజుల, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పాతగుంట గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): తొట్టంబేడు మండలం రామానాయుడు ఎస్టీకాలనీలో బియ్యపు పవిత్రారెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మండల కన్వీనర్ ఉన్నం వాసునాయుడు, జెడ్పీటీసీ మునిరత్నం, సర్పంచ్ జగదీశ్వర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట: రక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని ఆర్.మల్లవరం ఎస్టీ కాలనీ పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు బాల చేతుల మీదుగా కేక్ కట్ చేసి, దుప్పట్లను పంపిణీ చేశారు. సంస్థ సభ్యుడు సూరి, ధరణి తదితరులు పాల్గొన్నారు.







కేవీబీపురం: కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న నాయకులు, శ్రీకాళహస్తి: అన్నదానం చేస్తున్న సిరాజ్‌బాషా, చీరలు అందజేస్తున్న పవిత్రారెడ్డి

కలవర పెడుతున్న కళ్లకలక

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పలు గ్రామాల్లో వాతావరణంలో మార్పుల వల్ల గాలి ద్వారా కళ్ల కలక వ్యాప్తి అధికంగా ఉంది. కళ్ల కలక సోకిన కళ్లు మంటలెక్కి, పిసరు కట్టి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కళ్ల కలక బాధితులు ఆరోగ్య జాగ్రత్తలపై మండల వైద్యాధికారి దివాకర్ పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కళ్ల కలక సోకిన వారు తమ కళ్ల నుంచి కారే నీటిని శుభ్రమైన తడిదుస్తులతో తరచూ శుభ్రపరుచుకోవాలని, చేతులను తరచూ సబ్బుతో కడుక్కోవాలన్నారు. ఉతికిన టవళ్లు, ఖర్చీఫ్‌ను మాత్రమే వినియోగించాలని తెలిపారు. కళ్ల కలక తగ్గే వరకు కళ్లజోడు పెట్టుకోవాలన్నారు. అప్పటికీ నయం కాకపోతే వైద్యులను సంప్రదించాలన్నారు. కళ్లకలక ఉన్న వారి కళ్లలోకి చూడడం వల్ల ఈ వ్యాధి సోకే అవకాశం లేదని, వారి కళ్లను తాకిన చేతితో ఇతరులను స్పృశిస్తే కళ్లకలక వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే ఆకుకూరలు, విటమిన్ ఏ ఉండే ఆహారం ఎక్కువగా తీసుకోవాలన్నారు.

దుకాణాల నిర్వహణకు వేలం



వేలంపాట నిర్వహిస్తున్న ఆలయ అధికారులు

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లి శ్రీపల్లి కొండేశ్వర స్వామి ఆలయంలో దుకాణాల నిర్వహణకు సోమవారం ఉదయం 10 గంటలకు దేవదాయ శాఖ తిరుపతి డివిజన్ పర్యవేక్షణ అధికారి పి.ఫణిరాజశయన ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ ఏవీఎం మునిచంద్రశేఖర్ రెడ్డి (బాలాజీ రెడ్డి) బహిరంగ వేలం నిర్వహించారు. ఏడాది పాటు కారు, బైకు పార్కింగ్ రుసుం వసూలు చేసుకునేందుకు వెళ్లూరు గ్రామానికి చెందిన కె.చంద్రశేఖర్ రూ.6,95,000లకు హెచ్చు పాట పాడి లీజు హక్కు పొందారు. ఈసారి రూ.50 వేలు వేలంలో అధికంగా వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. మిగిలిన షాపులకు డిపాజిట్లు చెల్లించి నిర్ణీత ధర పాడేందుకు దుకాణదారులు ముందుకు రాకపోవడంతో ఈ నెల 22 నాటికి వేలం వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి కె.రామచంద్ర రెడ్డి, పాలకమండలి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు టీడీపీపై నమ్మకం పోయింది



మీడియాతో మాట్లాడుతున్న సుమన్‌కుమార్

నారాయణవనం: యువతలో నైపుణ్యాలను పెంచి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట అడ్డగోలుగా వందల కోట్లను మింగేసిన చంద్రబాబును, టీడీపీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సుమన్‌కుమార్ అన్నారు. ఎంపీపీ దివాకర్‌రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి ఆయన సోమవారం మీడియాతో ఆయన మాట్లాడారు. చంద్రబాబు సీఎంగా పదవి చేపట్టినప్పటి నుంచే అవినీతి ప్రారంభమైందన్నారు. అవినీతి చేసినట్లు రుజువు కావడంతో చంద్రబాబుకు రిమాండ్ విధిస్తే టీడీపీ నాయకులు రాష్ట్రప్రభుత్వంపై బురద చల్లడం సరికాదన్నారు. అరెస్టు అయిన చంద్రబాబు పబ్లిసిటీ కోసం పార్టీ నాయకులను రెచ్చగొట్టే రీతిన వ్యవహరిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్నారని అన్నారు. ఎంపీపీ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సెప్టెంబర్‌లో చనిపోతే టీటీడీ వర్గాలు పండగ చేసుకున్నాయని గుర్తు చేశారు. అదే సెప్టెంబర్‌లో అవినీతిపై చంద్రబాబు జైలుకు వెళ్లారని అన్నారు. ఉపఎన్నికల ప్రచారంలో జగనన్నకు అవమానం జరిగిన నంద్యాలలోనే చంద్రబాబును సీఐడీ అరెస్ట్ చేయడం యాదృచ్ఛికం అయినప్పటికీ భగవంతుని లెక్క తప్పదన్నారు. మండల సచివాలయ జేసీఎస్ కన్వీనర్ కోనేటి బాబు మాట్లాడుతూ ప్రశ్నించడానికి, ప్రజల కోసం పార్టీ అంటున్న పవన్ కల్యాణ్ అవినీతిపరుల కోసం పనిచేస్తున్నారని అన్నారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప, సర్పంచ్‌లు ధర్మలింగం, గుణశేఖర్, నాయకులు అశోక్, రాజా తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరులో గంగమ్మ జాతర సందడి



గంగమ్మ తల్లి ప్రతిమలు (ఫైల్)

పుత్తూరు రూరల్: పుత్తూరు గ్రామదేవత గంగమ్మ జాతరను ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు. శ్రావణ మాసంలో వచ్చే వరలక్ష్మీవ్రతంతో పాటు శ్రీద్రౌపదీదేవి సమేత శ్రీధర్మరాజుల స్వామి తిరునాళ్ల తరువాత పుత్తూరు జాతర నిర్వహించడం ఆనవాయితీ. ఈనెల 5వ తేదీ తొలి మంగళవారం గ్రామదేవత ఆరేటమ్మకు పాలాభిషేక బ్రహ్మోత్సవం నిర్వహించారు. అదేరోజు రాత్రి గంగ జాతర చాటింపు వేశారు. ఈనెల 12 మంగళవారం రాత్రి 8 గంటలకు చాటుబండి ఊరేగింపు నిర్వహించనున్నారు. 13న బుధవారం స్థానిక బజారు వీధిలోని నాలుగు వీధుల కూడలిలో గంగమ్మను ప్రతిష్ఠించి జాతర నిర్వహిస్తారు. ఇందుకోసం బజారు వీధిలోని నాలుగు వీధుల కూడలి వద్ద చలువ పందిళ్లు, వస్త్రాలంకరణ, అమ్మవారి ఆలయానికి ప్రత్యేక విద్యుత్ దీప అలంకరణలు, ఇరువైపులా క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

గెరిగ, చాటుబండి ఊరేగింపు..

గంగ జాతరను పురస్కరించుకుని ఆదివారం నుంచి బుధవారం వరకు 4 రోజుల పాటు గెరిగ పట్టణంలోని ప్రతి వీధిలో ఊరేగిస్తారు. అలాగే మంగళవారం రాత్రి 8 గంటలకు బజారువీధిలోని గంగమ్మ ఆలయం నుంచి నిర్వాహకులు మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా బయలుదేరి కాపువీధిలోని కేశావ ఆచారి కుటుంబం వారు తయారు చేసిన చాటుబండికి పూజలు చేస్తారు. అక్కడ నుంచి చాటుబండిని తీసుకుని మండపం వద్ద ఉంచి పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఆరేటమ్మ ఆలయం వద్దకు వెళ్లి పసుపు–కుంకుమ సమర్పిస్తారు. తిరుగు ప్రయాణంలో దివిలి వెంకట్రాయులు మండడి కుటుంబం వారిచే చాటుబండి బలిదానం నిర్వహిస్తారు. అక్కడ నుంచి కుమ్మరి కన్నయ్య ఇంటికి వెళ్లి గంగ పెట్టె తీసుకుని మండపం వద్దకు చేరుకుంటారు. అక్కడ అన్నంతో దీపం వెలిగించి పూజలు నిర్వహిస్తారు.



గెరిగ ఊరేగింపు

తొలిపూజ ఇలా..

బుధవారం ఉదయం 4 గంటలకు అమ్మవారి ప్రతిష్ఠ అనంతరం తరతరాలుగా వస్తున్న ఆనవాయితీగా కోడి, మేకపోతు, దున్నపోతులను బలిదానం చేయడంతో అమ్మవారు కన్నులు తెరుస్తారు. అమ్మవారి తొలిహారతిని బెస్త సంఘం పినపెద్దకు ఇస్తారు. అనంతరం భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. అలాగే బుధవారం రాత్రి 7 గంటలకు కాపు వీధిలో పాటకచేరీ నిర్వహిస్తారు. 9 గంటలకు బెస్త సంఘం వారిచే గంగమ్మకు ముత్యాల హారతి ఇస్తారు. దీంతో జాతర పరిసమాప్తి అవుతుంది. అనంతరం అమ్మవారిని ఊరేగింపుగా తీసుకుని వెళ్లి అమ్మోరుగుంటలో నిమజ్జనం చేస్తారు.

Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీస్ : తిరుపతి
ఎస్ వి యు క్యాంపస్, తిరుపతి. ఫోన్: 0877-2247979

స్థిరాస్తుల విక్రయము కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకమునకు, ముఖ్యముగా ఋణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు తెలియజేయడమేమనగా ఈ దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డు క్రెడిటార్ వారికి తనఖా/చార్జ్‌డ్ చేయబడి, అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే నిర్మాణాత్మక/ భౌతిక స్వాధీనత చేసుకొనబడి "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అనే పద్ధతిపై అమ్మకము చేయబడును, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ దిగువ చెప్పబడిన వారికి ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు మరియు హామీదారులు నుండి బకాయి సొమ్ము వసూలు కొరకు ఈ అమ్మకం జరుపబడును. అమ్మకం తేదీ, రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావతు వివరములు ఈ దిగువ ఇవ్వబడినవి.

1) బ్రాంచ్ పేరు, చిరునామా : మంగళం బ్రాంచ్, 9-679, కరకంబాడి మెయిన్ రోడ్, మంగళం క్వార్టర్స్ ఎదురుగా, తిరుపతి-517507, టెలిఫోన్ నెం.0877-2282277.
ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా : 1.(ఎ). శ్రీమతి మేరుగు హేమా రాణి, భర్త. మేరుగు తులసీ రామ్, డి.నెం.6-12-17/బి2, కనకభూషణం లేఅవుట్, రెవెన్యూ వార్డు నెం.09, పద్మావతి పార్క్ దగ్గర, తిరుపతి, తిరుపతి జిల్లా-517501. ఆఫీసు చిరునామా : శ్రీమతి మేరుగు హేమా రాణి, భర్త. మేరుగు తులసీ రామ్, ల్యాబ్ టెక్నీషియన్, మైక్రో బయాలజీ డిపార్ట్‌మెంట్, స్విమ్స్, తిరుపతి, తిరుపతి జిల్లా-507501.
1(బి): శ్రీ మెరుగు తులసీ రామ్, తండ్రి : ఎమ్ వెంకటరత్నం, డి.నెం.6-12-17/బి2, కనకభూషణం లేఅవుట్, రెవెన్యూ వార్డు నెం.09, పద్మావతి పార్క్ దగ్గర, తిరుపతి-517501.
సహ-పూచీదారు : 2. లేటు మోచల చెంగల్‌రాయులు మరణించినందున వారికి చట్టరీత్యా వారసులు, ఇంటి నెం.7-14, అరేపల్లి, రంగంపేట పోస్టు, చంద్రగిరి మండలం, తిరుపతి జిల్లా-517102
బకాయి మొత్తం : తేది.31.07.2023 నాటికి రూ.22,83,943.95 పై. + వడ్డీ & ఇతర చార్జీలు :
స్థిరాస్తి వివరములు : తిరుపతి జిల్లా, చంద్రగిరి సబ్-జిల్లా, చంద్రగిరి మండలం, నెం.71 అరేపల్లి రెవెన్యూ గ్రామ ఖాతాలో, అరేపల్లి గ్రామ పంచాయితీ, ముస్లిం వీధి రెసిడెన్షియల్ ఏరియా, డి.నెం.3-70/ఎ, సర్వే నెం.292/3 లో మొత్తం విస్తీర్ణం-777 చ॥అ॥లు లేదా 86.33 చ॥గ॥లులోని గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం-660 చ॥అ॥లు, మొదటి అంతస్తు విస్తీర్ణం-486 చ॥అ॥లు, రెండవ అంతస్తు విస్తీర్ణం - 486 చ॥అ॥లుతో గల తో ఉన్న నివాసయోగ్యమైన భూమి మరియు భవనం (గ్రౌండ్ ఫ్లోర్ + మొదటి అంతస్తు + రెండవ అంతస్తు) శ్రీమతి మేరుగు హేమా రాణి గారికి చెందినది.
హద్దులు : తూర్పు : వీధి, పడమర : వి. నూర్జహాన్ గారికి చెందిన ఇల్లు, ఉత్తరం : ఖాళీ స్థలం, దక్షిణం : ఖాళీ స్థలం.
రిజర్వు ధర : రూ. 34,79,000.00 ధరావతు : రూ. 3,47,000.00

2) బ్రాంచ్ పేరు, చిరునామా : యోగి మల్లవరం బ్రాంచ్, 11-166/8, నవ జీవన్ బ్లైండ్ రిలీఫ్ సెంటర్ ఎదురుగా, యోగి మల్లవరం, తిరుచానూరు, తిరుపతి జిల్లా-517503, టెలిఫోన్ నెం.0877-6540501.
ఋణగ్రహీతలు / ప్రొప్రయిటర్ పేర్లు మరియు చిరునామా : 1. మెస్సర్స్ శ్రీ సాయి శ్రీనివాస ఏజెన్సీస్, ప్రొప్రయిటర్ : దద్దాల సురేంద్ర చౌదరి, డి.నెం.7/108/4, పద్మావతిపురం, తిరుచానూరు రోడ్, తిరుపతి జిల్లా-517501. 2. శ్రీ దద్దాల సురేంద్ర చౌదరి, తండ్రి : డి వెంకటరమణ నాయుడు, డి.నెం.6/బి-37/ఎ, రావిళ్లవారిపల్లి, పెద్దమల్లెల పోస్టు, రొంపిచెర్ల మండలం, చిత్తూరు జిల్లా-517192. మరొక చిరునామా: శ్రీ దద్దాల సురేంద్ర చౌదరి, తండ్రి : డి వెంకటరమణ నాయుడు, డి.నెం.6-34 దగ్గర, భాస్కర్ నాయుడు కాలనీ, ముళ్ళపూడిగ్రామం, పాడిపేట పోస్టు, తిరుచానూరు, తిరుపతి జిల్లా-517503.
బకాయి మొత్తం : తేది.31.08.2023 నాటికి రూ.21,86,687.25 పై. + వడ్డీ & ఇతర చార్జీలు :
స్థిరాస్తి వివరములు : చిత్తూరు జిల్లా, రొంపిచెర్ల మండలం, చిచిలివారిపల్లి గ్రామ పంచాయితీ, పెద్దమల్లెల గ్రామ ఖాతాలో, రావిళ్లవారిపల్లి గ్రామం, రాజా వీధి, డి.నెం.6/బి-37/ఎ, సర్వే నెం.1335/1 వద్ద 0.15 సెంట్లలో 990 చ॥అ॥లు విస్తీర్ణం గల నివాస భూమి మరియు అసంపూర్తిగా నిర్మించబడిన భవనం శ్రీ దద్దాల సురేంద్ర చౌదరి గారికి చెందినది.
హద్దులు : తూర్పు : రోడ్, పడమర : తనఖాదారులకు చెందిన భూమి, ఉత్తరం : ఎమ్ జయరామానాయుడు గారికి చెందిన ఇల్లు, దక్షిణం : పి వెంకట రమణ గారికి చెందిన ఇల్లు.
రిజర్వు ధర : రూ. 10,46,000.00 ధరావతు : రూ. 1,04,000.00

వేలం తేది మరియు సమయం : 13-10-2023 & మధ్యాహ్నం 12.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం. వరకు

10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో. వేలం ముగిసే ముందు చివరి 10 నిమిషాల లోపు బిడ్ వేసే ప్రతి సారి ఇ-వేలం ముగింపు 10 నిమిషాలు పొడిగించబడుతుంది.

ఆస్తుల విక్రయమునకు సంబంధించిన మరిన్ని ఇతర నియమ నిబంధనలకు తెలియజేసిన లింక్ https://www.ibapi.in సందర్శించగలరు.
రిజిస్ట్రేషన్ మరియు లాగిన్, బిడ్డింగ్ రూల్స్ కొరకు https://mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp నందు చూడగలరు.

తేది : 11.09.2023, ప్రదేశం : తిరుపతి
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా